# అనుబంధపు పాఠాలు

# పరిసయ్యులు అభ్యంతర పడినప్పుడు

## (మత్తయి 15:12-14)

వారి పారంపర్యాచారం వలన దేవుని వాక్యాన్ని నిరర్థకం చేశారని పరిసయ్యులకు ప్రభువు తెలిపారు (మత్తయి 15:3-6). ఆయన వారిని "వేషధారులని" పిలిచారు; ప్రవక్తయైన యెషయాచే ఖండింపబడినవారని అన్నారు (మత్తయి 15:7-9). జనసమూహం వెళ్లి పోయింది "అంతట ఆయన శిష్యులు వచ్చి-పరిసయ్యులు ఆ మాట విని అభ్యంతర పడిరని నీకు తెలియునా అని" ఆయనను అడిగారు (మత్తయి 15:12). అభ్యంతర పడిరనడం అల్పమైన సంగతిగా నాకు తోస్తుంది. మత సంబంధమైన ఆ నాయకులు తీవ్రంగా గాయపరచబడియుంటారు!

అది ఒక చట్టంగా, యితరులకు అభ్యంతరం కలుగజేయకుండ చూచుకోవాలని బైబిలు బోధిస్తుంది (మత్తయి 17:27; 18:6; రోమా 14:21; 1 కొరింథీ. 8:13 KJV).[1] కొన్నిసార్లు, ఏమి చెప్పినా, ఏమి చేసినా, ప్రజలు అభ్యంతరపడుతూ ఉంటారు – ప్రభువైన యేసు మాటలతో పరిసయ్యులు అభ్యంతరపడినట్టే (మత్తయి 13:57; మార్కు 6:3). మనుష్యుని ఆంతర్యంలో ఏమున్నదో ఎరిగే (యోహాను 2:24, 25) యేసు, పరిసయ్యుల హృదయాలను చూచినవారై వారి ద్వేషాన్ని శాంతింపజేయడం కుదరని పనియని గుర్తించారు. వారితో ఆయన పలికిన మాటలు ప్రాథమికంగా అక్కడ వింటున్నవారి కొరకు, వేషధారులైన ఆ ఉపదేశకుల విషయం జాగ్రత్త కలిగియుండుడని ఈ జనులను హెచ్చరించడానికి ఉద్దేశించబడ్డాయి (మత్తయి 16:6, 12). మోమాటము లేని క్రీస్తు మాదిరి – మన బోధలో యితరులను అభ్యంతర పెట్టేవారుగా ఉండమంటుందా? లేదు ఎందుకంటే, నీవు నేను మనుష్యుల హృదయాలను ఎరుగలేం. మనం ఎప్పుడైనను "ప్రేమకలిగి సత్యము చెప్పుచు" అనే స్థితిలోనే కొనసాగవలసి యుంటుంది. (ఎఫెసీ. 4:15).

పరిసయ్యులు అభ్యంతర పడ్డారంటే ప్రభువు దాన్ని గూర్చి పట్టించుకో లేదు, కాని ఆయన శిష్యులు మాత్రం దాని విషయమై బహు అక్కర కలిగి యున్నారు. ఈ పండితులను గౌరవించాలని వారు బాల్యం నుండి నేర్పించబడ్డారు. పైగా, నాయకులకు ఎంత పలుకుబడి ఉందో వారెరుగుదురు – మరియు ఆయన వారిని యిలాగే అభ్యంతరపెడుతూ ఉంటే ఎంత తీవ్రమైన పరిణామాలు తమ యజమానుడును, తామును ఎదుర్కొవలసి యుంటుందో అపొస్తలులకు తెలుసు.

తన శిష్యులను ప్రభువు ఆదరించడానికి త్వరపడి, "– పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగించబడును" అని తెలిపారు (మత్తయి 15:13). "మొక్క" అనేది పరిసయ్యులచే బోధింపబడిన పారంపర్యాచారాన్ని సూచిస్తుందా? లేక వారి ఉపదేశం మీద ఆధారపడిన పరిసయ్య విధానాన్ని సూచిస్తుందా? జవాబేమంటే – పైది అంతా కలిపి "దేవుడు ధర్మశాస్త్రపు ఉపదేశాన్ని మాత్రమే నాటాడు కాని ఆయన పరిసయ్యుల పారంపర్యాచారాలను నాటలేదు." తోటలోని మొక్కలను హానికరమైన కలుపు మొక్కలు ఎలాగో, అలాగే, మనుష్యులు కల్పించిన పారంపర్యాచారాలు మనుష్యుల జీవితాల్లోను హృదయాల్లోను ఉన్న దేవుని వాక్యాన్ని అణచివేస్తాయి (మత్తయి 15:3, 6, 9).

బాధ్యతగల తోటమాలి తన తోటలో నుండి కలుపు మొక్కలను ఏరివేసినట్టు, దేవుడు అబద్ధ బోధకులను, వారి బోధలను పెరికి పడవేస్తారు.

అందువలన, "వారి జోలికి పోకుడి" అని ఆందోళన చెందుతున్న తన అపొస్తలులకు ఆయన తెలియజేశారు (మత్తయి 15:14ఎ). అంటే, వారి అబద్ధ బోధను ఎదిరించకుండ, వారి తప్పును బయటపెట్టకుండ వారిని విడిచిపెట్టుమని ఆయన తన శిష్యులకు బోధించలేదు. ఆలాగైతే, ఆయన చేసే దానితో ఆయన మాటలు వ్యతిరేకిస్తాయి (మత్తయి 23 చూడు). అయితే, యింతకు ఆయన చెప్పేదేమంటే – "వారి ఆగ్రహాన్ని లక్ష్యపెట్ట కండి"[2] "గనుక వారిని లక్ష్యపెట్టకండి" అని The Living Bible అంది.

పరిసయ్యుల ఆగ్రహానికి భయపడకుండుటకు ఆయన వారికి ఒక కారణాన్ని యిచ్చారు: అదేమంటే, చివరికి, దేవుడే వారి సంగతి తేల్చుకుంటాడు. ఇప్పుడు ఆయన మరొక కారణం యిస్తున్నారు. "వారు గ్రుడ్డివారైయుండి వారికి త్రోవ చూపువారు.[3] గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురు గదా అనెను" (మత్తయి 15:14బి). పరిసయ్యులు పరపక్షద్వేషము, అహంకారము, స్వార్థము అనే వాటిచే గుడ్డివారై ఉన్నారు. కడకు, వారి గుడ్డి తనం స్వనాశనంగా ఫలిస్తుంది.

క్రీస్తు యింతకు తన శిష్యులకు చెప్పేదేమంటే, సత్యమైన దాన్ని ఉపదేశింపకుండ "చచ్చే మొక్కలచే," గుడ్డి నాయకులచే తొలిగింపబడకండి. మనకు పాఠమేమంటే, మనం మన మార్గం తప్పి శత్రువులను చేసికోకుండ జాగ్రత్తపడి, మనం మానుకునే వరకు మనలను నిరుత్సాహపరిచేటట్టు వ్యతిరేకతను ఎన్నడే రానియ్యకూడదు.

---

సూచనలు

[1]"అభ్యంతరము" అనే మాటకు గ్రీకులో నానా అర్థాలున్నాయి, "తొట్రిల్లునట్టు చేయు" అనే అర్థం కూడా ఉంది. అన్ని రకాలైన అర్థాలను ఇందులో పొందుపర్చాను. [2]ఈ ప్రతిపాదనను కీర్తనలు 37:1, 2లతో పోల్చి చూడు. [3]మత్తయి 23:16, 17, 19 చదువు. [4]ఈ వాక్య భాగం అబద్ధ బోధకులు వారి తప్పిదములకు ఎంత బాధ్యులో అబద్ధ బోధకులను వెంబడించువారు అంతే బాధ్యులని బోధిస్తుంది.

## ప్రభువు యొక్క లిమిటెడ్ కమీషన్ నోట్స్

**మత్తయి** 10:9,10ఎ: "మీ సంచులలో బంగారమునైనను వెండినైనను రాగినైనను ప్రయాణముకొరకు జాలెనైనను రెండు అంగీలైనను చెప్పులనైనను చేతికఱ్ఱనైనను సిద్ధపరచుకొనకుడి; జాలె అనేది ఆహార వస్తువులను మోసికొనిపోయేది. అపొస్తలుల ఆహార వస్తువులు తీసికొని పోయేది లేదు గనుక, వారికి అలాటి సంచులు అవసరం లేదు.

**మార్కు** 6:10: "...మీరెక్కడ ఒక యింట ప్రవేశించెదరో అక్కడనుండి మీరు బయలుదేరువరకు ఆ యింటనే బసచేయుడి" (మత్తయి 10:11; లూకా 9:4లను చూడు). ఒక యింట ప్రవేశించడం అక్కడ నుండి బయలుదేరడం అనేది సవిస్తరమైన కర్మకాండతో కూడినదై యుంటుంది. ఇంటింట తిరగడమంటే–కాలక్షేపం ఊరకే జరిగిపోతుంది (లూకా 7:44–46). దానివలన అపొస్తలుల సమయం వ్యర్థమౌతుంది.

**మత్తయి** 10:12,13: "ఆ యింటిలో ప్రవేశించుచు, ఇంటివారికి శుభమని చెప్పుడి. ఆ యిల్లు యోగ్యమైనదైతే మీ సమాధానము దానిమీదికి వచ్చును; అది అయోగ్యమైనదైతే మీ సమాధానము మీకు తిరిగి వచ్చును." ఇంట ప్రవేశించునప్పుడు సహజమైన శుభ వచనం –"ఈ యింటికి సమాధానము కలుగుగాక" అని అయినా, ఆ యింటివారు అపొస్తలుల సందేశాన్ని నిరాకరించినట్టయితే, వారు ఆ సమాధానాన్ని పొందలేరు (14, 15 వచనాలు చూడు).

**మత్తయి** 10:14: "ఎవడైనను మిమ్మును చేర్చుకొనక మీ మాటలు వినకుండిన యెడల మీరు ఆ యింటినైనను ఆ పట్టణమునైనను విడిచిపోవునప్పుడు మీ పాదధూళి దులిపివేయుడి" (మార్కు 6:11; లూకా 9:5లను చూడు). అవిశ్వాసులైన అన్యజనులు తాకినదేదైనను అపవిత్రమని యూదులు నమ్మేవారు. అన్యజనుల దేశములలోనుండి వారు పాలస్తీనాలో ప్రవేశించునప్పుడు, అన్యజనుల అపవిత్రమైన ధూళిని వారి పాదములనుండి దులిపి వేసికొంటారు. అవిశ్వాసులైన యూదులు అవిశ్వాసులైన అన్యజనులకంటెను ఏ మాత్రము శ్రేష్ఠులు కారని సూచన ప్రాయమైన క్రీస్తు ఆజ్ఞ సూచిస్తుంది. అపొ. 13:15 పై నోట్సును "కార్యగ్రంథం, భాగం 3లో" చూడు.

**మత్తయి** 10:17: "మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి....తమ సమాజ మందిర ములలో మిమ్మును కొరడాలతో కొట్టింతురు." సమాజమందిరములలో ఉపయోగించే తీవ్రమైన క్రమశిక్షణా కార్యము కొరడాలతో కొట్టుట. ఇది పరిచారకునిచే చేయబడుతుంది (ఈ సంచికలో సమాజమందిరపు పరిచారకుని గూర్చిన నోట్సు చూడు).

**మత్తయి** 10:23: "....మనుష్యకుమారుడు వచ్చువరకు మీరు ఇశ్రాయేలు పట్టణములలో సంచారము చేసియుండరని నిశ్చయముగా మితో చెప్పుచున్నాను. ఈ అధ్యాయములో దీనిని కష్టముగల వచనముగా ఎంచుతారు.[1] "వచ్చువరకు" అనే దానికి మనకు అర్థం సరిగా తెలియదు. "వచ్చుట" అనే పదం క్రీ.శ. 70లో యెరూషలేము నాశనం చేయడానికి ప్రభువు తీర్పులో వచ్చును అని సూచించవచ్చు. ఇది 15వ వచనంలో చక్కగా అతికిపోతుంది. ప్రభువు అదే పట్టణాలకు తమ వెంట వస్తున్నారనేదే కేవలం దాని భావమైయుండవచ్చు (మత్తయి 11:1)[2]

**మత్తయి 10:25బి**: "....ఇంటి యజమానుని బయెల్జెబూలని వారు పేరు

పెట్టియుండిన యెడల ఆయన యింటివారికి మరి నిశ్చయముగా ఆ పేరు పెట్టుదురు గదా." ప్రభువు అపవాది శక్తివలన దయ్యములను వెళ్లగొట్టుచున్నారని పరిసయ్యుల దేవదూషణకరమైన నిందను యిది సూచించుచున్నది. "క్రీస్తు జీవితం, భాగం 2లో" వారి నింద, దానికి ఆయన జవాబును చూడు.

**మత్తయి** 10:26: మిమ్మును హింసించువారికి భయపడకుడి "మరుగైన దేదియు బయలుపరచబడకపోదు, రహస్యమైనదేదియు తెలియబడకపోదు." మరుగైన దాని గూర్చి ప్రభువు పలికినప్పుడు, తనను, తన అపొస్తలులను, వారి పనిని నశింపజేయాలనే శత్రువుల యొక్క పన్నాగాలను గూర్చి ఆయన సూచించుచుండవచ్చు. "వారి రహస్యపు పన్నాగాలు బహిరంగ సమాచారమౌతుంది" అని Living Bible అంటుంది. ఈ ప్రవచనం నెరవేర్చబడింది.

**మత్తయి** 10:41, 42: ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందును; నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొనువాడు నీతిమంతుని ఫలము పొందును. మరియు శిష్యుడని యెవడు ఈ చిన్న వారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మితో చెప్పుచున్నాను." అపొస్తలులను నిరాకరించువాడు శపింపబడునని ప్రభువు ముందుగా తెలిపారు (14, 15 వచనాలు). వారినీ వారి సందేశాన్నీ అంగీకరించేవాడు దీవించ బడునని ఆయన యిక్కడ తెలుపుతున్నారు. రక్షణలో ఒక్క విషయం మాత్రమే యిక్కడ ఆలోచనలో ఉందని గ్రహించాలి. అపొస్తలులను అంగీకరించడం కప్పు చన్నీళ్లు యివ్వడంతో ప్రదర్శింపబడుతుంది. కేవలం గిన్నెడు కప్పు యిస్తేనే రక్షణ వస్తుందనేది సందేశం కాదు. తక్కిన వాటితో పాటు అపొస్తలులను అంగీకరించేవారు రక్షింప బడతారనేది సందేశం.[3]

**మార్కు** 6:12, 13: "కాగా వారు బయలుదేరి, వెళ్లి...ప్రకటించుచు అనేక దయ్యములను వెళ్లగొట్టుచు నూనెరాచి అనేక రోగులను స్వస్థపరచుచుండిరి." స్వస్థపరచడంలో నూనె రాయడమనేది (యాకోబు 5:14ను చూడు) ఏదో మర్మంగా ఉన్నట్టుంది. ఒకనికి నూనె రాయడంలో మూడు కారణాలున్నాయి. (1) కర్మకాండకు సంబంధించినది (నిర్గమ 30:25, 26, 30; 1 సమూ. 9:16; 15:1; 16:13). (2) ఆచరణకు సంబంధించిన ఉద్దేశముంది దువ్వుకొనడానికి సంబంధించినది (రూతు. 3:3; 2 సమూ. 14:2). ఈ సందర్భంలో, ఒకని తన నూనెతో అంటడంలో అతనికి సేదదీర్చడంలా ఉంటుంది (లూకా 7:46; హెబ్రీ. 1:9). (3) దానికి వైద్య సంబంధమైన గుణముంది. యెషయా 1:6 గాయములను కట్టడానికి సంబంధించి (లూకా 10:34); వారిని స్వస్థపరచకముందు అపొస్తలులు నూనె రాచినప్పుడు వారు ప్రత్యేకమైన కర్మకలాపం జరిగించారా? శ్రమ పరిహారంలో అక్కరను కనుపరచడమనే దాన్ని చేర్చారా? లేక వారు ప్రాథమికమైన వైద్య సదుపాయం చూపియుంటారా?[4] తాను స్వస్థపరచడంలో ప్రభువు ఎన్నడే నూనె రాయడం ఉపయోగించలేదు గనుక, ఈ విధానంలో అది అవసరమైన భాగమైయుండకపోవచ్చు. ప్రభువు కొన్ని సార్లు రోగులను ముట్టారు, ఉమ్మితో బురదచేసి కన్నులమీద పూశారు, అయినా చివరి ఫలితాలకు వీటితో సంబంధమున్నట్టు

కన్పించదు. అపొస్తలులు నూనె రాయడం అనేది కూడా ఈ రకానికే చెందినదై యుండవచ్చు.

---

సూచనలు

[1]Will Ed Warren, Class Syllabus, *The Life of Christ:The Synoptic Gospels*, Harding University, 1991, 41. [2]రెండవ రాకడ వరకు యూదులకు సువార్త ప్రకటింపబడుతుందనే వాగ్దానమని కొందరు నమ్ముతారు. అలాటి వాగ్దానం సందర్భానికి తగినదైయుండదు. [3]క్రీస్తు జీవితం, భాగం 6లో" మత్తయి 25:34–40పై నోట్సు చూడు. మనము దేవుని కృపవలన రక్షింపబడతామని మనం ఎల్లప్పుడు గ్రహించాలి (ఎఫెసీ. 2:8, 9). [4]ఇది కాకపోవచ్చు. ఎందుకంటే అద్భుతరీతిగా స్వస్థపరచే శక్తిని ప్రభువు అపొస్తలులకిచ్చారు. ఇప్పుడెలాగో, అప్పుడు కూడా అది అంతే సత్యం. అదేమంటే–మనకు  మనం చేసికోగలిగిన దానిని దేవుడు మనకొరకు చేయడు.

ట్రూత్ ఫర్ టుడే వర్ల్డ్ మిషన్ స్కూలువారు పొందిన క్రైస్తవుల ఔదార్యంవలన బైబిలు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా యివ్వగలుగుతుంది. మా వద్ద ఉన్న అడ్రస్స్ పట్టికను సంపూర్తి చేయటానికి సహాయపడేటట్లు ఈ క్రింది వివరాలను ఇవ్వమని కోరుతున్నాం.

మీ వివరాలు సరిగ్గా ఉన్నట్లు దృఢపరుస్తూ, మీ పఠనానికి ఈ స్టడీ మెటీరియల్స్ సహాయపడుతున్నట్లు మేము తెలుసుకోగోరుతున్నాం, గనుక దయచేసి కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా మాకు వ్రాయండి. ప్రభువు పనిలో దేవుడు మిమ్మును దీవించును గాక.

ఒక దానికి గుర్తు పెట్టండి: ❐ పురుషుడు ❐ స్త్రీ

పేరు:________________________________

పూర్తి చిరునామా: (పెద్ద అక్షరాలలో ఆంగ్లములో వ్రాయండి)

________________________________

________________________________

________________________________

క్రొత్త అడ్రస్స్: (మీ చిరునామాలో మార్పు ఉన్నయెడల క్రొత్త/పాత అడ్రస్సలను మాకు వ్రాయండి.)

________________________________

________________________________

________________________________

ఇమెయిల్ అడ్రస్స్: ____________________________

ఏ సంఘముతో ఉన్నావ్?____________________________

కూడే స్థలమెక్కడ?____________________________

సువార్తికుని పేరు:____________________________

నీవు ఉన్న స్థానిక సంఘములో నీ పాత్ర ఏమైయుంది (నీకు వర్తించే దానికి గుర్తు పెట్టు):

❐ సువార్తికుడను ❐ సభ్యుడను ❐ బైబిలు ఉపదేశకుడను ❐ సభ్యుడను కాను

ట్రూత్ ఫర్ టుడే వర్ల్డ్ మిషన్ స్కూలునుండి ఇప్పుడు క్రమంగా పుస్తకాలను పొందుచున్నావా (ఒక దానికి గుర్తు పెట్టు):

❐ లేదు

❐ అవును, నా చిరునామాకి నేరుగా పంపబడింది

❐ అవును, ____________________ వారిచే నాకు ఇవ్వబడింది

ఏ భాషలో రచనలు పొందకోరుతావ్ (ఒక దానికి మాత్రమే గుర్తు పెట్టు):

❐ తెలుగు ❐ తమిళు ❐ హిందీ ❐ ఇంగ్లీషు

నీవు పొందుచున్న రచనలను ఏ విధంగా ఉపయోగిస్తున్నావ్/ఉపయోగిస్తావ్?____________

________________________________

ఈ రచనలను వేరే ఎవరైనా క్రమంగా పొందగోరినచో ఈ ప్రతిని నకలు చేసి వారికి ఇవ్వండి. ఈ ప్రతిని పూరించి మా చిరునామాకు పంపండి: Truth for Today, Post Bag No: 5311, Shivajinagar, Bangalore - 560-001.